అర్వపల్లి : తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

ధాన్యం కాంటాలు త్వరగా చేపట్టాలి

● వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

అర్వపల్లి, ఏప్రిల్ 11 : మండల పరిధిలోని తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి జి.శ్రీధర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కేంద్ర నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్య రాశులు అధికంగా ఉండడంతో కాంటాలు త్వరగా చేపట్టాలన్నారు. రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఎండ బెట్టుకొని నాణ్యత ప్రమాణాలు వచ్చేలా ధాన్యాన్ని శుభ్రపర్చుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. అలాగే తిమ్మాపురం ఎక్స్‌రోడ్‌లో తాగునీటి ఎద్దడి ఆవాస ప్రాంతాన్ని పరిశీలించి నివారణకు చేపడుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ, గ్రామ ప్రత్యేక అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఏఈఓ సత్యం పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

నాగారం : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి అశోక్ తెలిపారు. మండల పరిధిలోని వర్ధమానుకోటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. తేమ శాతాన్ని పరిశీలించి త్వరగా కాంటాలు అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని డి.కొత్తపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాల వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు.

రామాపురంలో కాలిన మామిడి చెట్లను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

నష్టపోయిన రైతులకు పంటల బీమా ఇవ్వాలి

నడిగూడెం, ఏప్రిల్ 11 : ప్రకతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా వర్తింపజేసి పరిహారం అందించాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామాపురంలో ప్రమాదవశాత్తు దగ్ధమైన కుక్కడపు వెంకటేశ్వరరావుకు చెందిన మామిడి తోటను ఆయన పరిశీలించి మాట్లాడారు. మామిడి చెట్లు కాలిపోవడం వల్ల సుమారుగా రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని కోరారు. నాగిరెడ్డి, కోటిరెడ్డి, రామారావు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు సూచనలిస్తున్న ఎంపీడీఓ జానకిరాములు

ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

● ఎంపీడీఓ జానకిరాములు

మఠంపల్లి, ఏప్రిల్ 11 : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ జానకిరాములు అన్నారు. మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 నుంచి 8 గంటల వరకు పని ముగించుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమికి రక్షణగా తలకు పాగా కానీ, కండువా కానీ కప్పుకోవాలన్నారు. వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కార్యదర్శి నగేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షం, మండల అధికారులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 11 : వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ అన్నారు. గురువారం సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న సునీత ఆధ్వర్యంలో శంకర్ విలాస్ చౌరస్తాలో మజ్జిగను పంపిణీ చేసి మాట్లాడారు. గద పదేండ్లుగా వేసవిలో బాటసారుల దాహహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గోపారపు రాజు, బొల్లం సురేశ్, గుడిపాటి రమేశ్, యాదా కిరణ్, బోనగిరి విజయ్‌కుమార్, పాలవరపు నరసింహారావు, దారం రమేశ్, శ్రీరంఘం కళ్యాణ్, కందిమల్ల రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	చౌటుప్పల్: 9182777638

ఘనంగా రంజాన్ వేడుకలు

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 11 : రంజాన్ పండుగ పవిత్రతకు, త్యాగానికి చిహ్నమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జనగామ రోడ్డులో గల ఈద్గాలో రంజాన్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రార్థనలో ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగలో భాగంగా ముస్లింలు నిర్వహించిన ప్రార్థనలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జడ్పీటీసీ జీడి భిక్షం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లి శివారులో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మేళ్లచెర్వు : రామాపురం గ్రామంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పాలకవీడు : యల్లాపురంలో రంజాన్ వేడుకలో పాల్గొన్న ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గోపాల్

నేరేడుచర్ల : నేరేడుచర్లలో మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో రంజాన్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

మునగాల : మజీద్ నందు నమాజ్ చేస్తున్న ముస్లింలు

చిలుకూరు : చిలుకూరులోని ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

నాగారం : శాంతినగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నూతనకల్ : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆత్మకూర్ ఎస్. : ఏనుబాముల ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పూలే విగ్రహానికి, చిత్రపటాలకు వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

బొడ్రాయిబజార్ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కోదాడ రూరల్ : కోమరబండ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

చిలుకూరు : తానీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న తానీల్దార్, సిబ్బంది

తిరుమలగిరి : జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న కందాల దామోదర్‌రెడ్డి

తుంగతుర్తి : మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారంలో యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న యువకులు

నూతనకల్ : జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అంబేద్కర్ పూలే అధ్యయన వేదిక నాయకులు

నేరేడుచర్ల బీసీ గురుకుల పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 11 : అతి వేగం ఇద్దరి యువకుల ప్రాణాలు బలి తీసుకున్నది. మితిమీరిన వేగంతో కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు యువకుల్లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అందరు చిన్ననాటి స్నేహితులు. వేసవి సెలవులు కావడంతో ఓ కారును అద్దెకు తీసుకుని కేతేపల్లి మండల కేంద్రం నుంచి సూర్యాపేటకు వచ్చారు. తిరిగి సూర్యాపేట నుంచి కేతేపల్లికి వెళ్తుండగా సూర్యాపేట పట్టణ పరిధిలోని రాయిన్‌గూడెం గ్రామ సమీపంలో హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో జటంగి సాయి (17), అంతటి నవీన్ (20) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మారగోని మహేశ్, గణేశ్, శివకు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

'నేటి బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి'

మునగాల, ఏప్రిల్ 11 : బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహిస్తున్న నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ గురువారం పిలుపునిచ్చారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు

బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరు కానున్నట్లు తెలిపారు.

కేవీకేలో కొనసాగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుంటున్న థియో వాన్ డిసాండే

నెదర్లాండ్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ మినిస్ట్రీ కేవీకే సందర్శన

గరిడేపల్లి, ఏప్రిల్ 11 : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంను గురువారం మాజీ సీనియర్ పాలసీ అడ్వైజర్, నెదర్లాండ్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ మంత్రిత్వ శాఖ థియో వాస్ డిసాండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెదర్లాండ్ ప్రభుత్వ సహకారంతో అగ్రి బయోటెక్ ఫౌండేషన్ సహకారంతో అనేక పరిశోధనలు, విస్తరణ ప్రాజెక్టులను కేవీకే చేపట్టినట్లు తెలిపారు. నాటి మినిస్ట్రీ ఫర్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్‌లో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్‌గా తాను ఆంధ్రప్రదేశ్, నెదర్లాండ్ బయోటెక్ ప్రోగ్రాంకు నిధులు సమకూర్చడంలో, ప్రాజెక్ట్ పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. తదుపరి కేవీకేలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేవీకే సెక్రటరీ డాక్టర్ ఎం.స్నేహలతా రెడ్డి, ఎస్ఏఐఆర్డీ డైరెక్టర్ ఘంటా అమరేందర్‌రెడ్డి, కేవీకే ఇన్‌చార్జి పీసీ నరేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి

● సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 11 : వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేసే నల్ల చట్టాలను రద్దు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దే దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కంబాల శ్రీను, సూర్యనారాయణ,

పార్టీ నాయకులు ఎల్లావుల రాములు, మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, రమేశ్, నరసయ్య, సత్యనారాయణ, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.